


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 23 మే 2025 పేజీలు 8


డిజిటల్ విధానంలో..

# స్త్రీ నిధి రుణాల చెల్లింపులు



**స్త్రీ నిధి యాప్‌ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలనలో భాగంగా పేదల జీవనోపాధి అభివృద్ధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్త్రీనిధి- ఆంధ్రప్రదేశ్, డిజిటల్ విధానం ద్వారా లబ్ధిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, బ్యాంకుల, ఇతర ఆర్థిక సంస్థలతో సహకరించి పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ, బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా 48 గంటలలోపు అందించేందుకు స్త్రీ నిధి చర్యలు చేపట్టింది. ఈ రుణాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శత కొరకు, చెల్లింపుల భద్రతా కోణంలో లబ్ధిదారులు పురోగతిని సాధించడం కోసం స్త్రీనిధి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా స్త్రీ నిధి పేరుతో ఒక డిజిటల్ యాప్‌ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.

మిగతా 2లో




# యోగాంధ్ర స్ట్రీట్‌గా

## బీఆర్‌టీఎస్ రోడ్డు!

- జూన్ 21 వరకు రోజూ ఉదయం ప్రత్యేక యోగా కార్యక్రమాలు
- ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2లో

జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా

# సరుకుల పంపిణీ పునః ప్రారంభం

దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ 2



పుల్లేటి కట్ట డ్రైయిన్ సమస్యకు

# శాశ్విత పరిష్కారం చూపిస్తాం



వివరాలు 4లో

జిల్లా సర్వసభ్య సమావేశంలో

# రగడ

వివరాలు 5లో

# దమ్ము ధైర్యం వుంటే..



## ఎమ్మెల్యే జగన్ నా సవాల్ స్వీకరించాలి

- అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ జిల్లా మినీ మహానాడు
- లిక్కర్ స్కామ్ ఎవరి హయంలో జరిగిందంటూ ఎమ్మెల్యే జగన్ రెడ్డికి సూటి ప్రశ్న
- సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు
- టీడీపీ ఆవిర్భావం నుంచి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర
- ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలు అమలు చేస్తున్న పలు రాష్ట్రాలు
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**ఇబ్రహీంపట్నం మే 22, మేజర్ న్యూస్ :** లిక్కర్ స్కామ్ ఎవరి హయంలో జరిగిందో పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి సమాధానం చెప్పాలంటూ ఎన్టీఆర్ జిల్లా మినీ మహానాడులో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తను ఒక ఎంపీని అని..పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి తన స్థాయి కాదని, తన స్థాయి కానీ వ్యక్తుల గురించి మాట్లాడటం ఇష్టంలేదన్నారు. కానీ జగన్ మాట్లాడటం వల్ల ఇప్పుడు తనకి మాట్లాడుతున్నట్లు చెప్పారు. తను ఎవరికి సమాధానం చెప్పనవసరం లేదని...కేవలం సీఎం చంద్రబాబు నాయుడు,

మిగతా 2లో

## జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ పునః ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 22, మేజర్ న్యూస్ :** రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభించి కార్డుదారులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని.. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, పంపిణీలో డీలర్లు అత్యంత పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీపై గురువారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు, రేషన్ దుకాణాల డీలర్లు, డీలర్ల అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేసేందుకు పూర్తిస్థాయిలో మాసాంతానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రేషన్ దుకాణాల ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థపై కార్డుదారులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు సేవలందించేలా చూడాలన్నారు. గౌరవ ప్రజాప్రతినిధులు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఇందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన విధంగా స్టాక్‌ను నిర్వహించడం, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయడం, కార్డుదారునికి ఈ-పోస్ రసీట్ అందించడం వంటివి చేయాలన్నారు. ధరలు, స్టాక్ బోర్డులను సరైన విధంగా ఏర్పాటుచేయాలన్నారు. ఏదైనా సాంకేతిక సహకారం కావాలంటే టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ-పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సేవల విషయంలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా చర్యలు తీసుకుంటోందని, నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకొని, ఎప్పటికప్పుడు విశ్లేషించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో నిబద్ధతతో రేషన్ దుకాణాలు కార్డుదారులకు సేవలందించాలని, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసేలా సరుకులు పంపిణీ విధానాన్ని అమలుచేయాలని సూచించారు. ఏపీఎస్‌టీపీడీఎస్ (నియంత్రణ) ఆర్డర్, 2018 ఉల్లంఘనలకు కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు చల్లా లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్.ఎల్ కృష్ణబాబు, డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎం.వెంకటరావు, జిల్లా ప్రెసిడెంట్ యు.వెంకటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి పి.శివప్రసాద్, జిల్లా ట్రెజరర్ ఎం.భూషణం, పౌర సరఫరాల డీటీలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

## దమ్ము ధైర్యం వుంటే ఎమ్మెల్యే జగన్ నా సవాల్ స్వీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)



మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు మాత్రమే సమాధానం చెబుతా నన్నారు. ఇబ్రహీం పట్నం మండలం గుంటుపల్లి సీఏ కన్వెన్షన్‌లో గురువారం ఎన్టీఆర్ జిల్లా మినీ మహానాడు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ సభాధ్యక్షత వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, టిడిపి శ్రేణులు నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగు తమ్ముళ్ల పై వైసిపి గుండాల దౌర్జన్యాలు, దాడులు ఆగలేదన్నారు. తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా విజయవాడకి చెందిన వైసిపి గుండా రౌడీ మూకలతో అలజడి సృష్టించాలని చూస్తే ఎ.కొండూరు లోనే నిలిపివేసి పోలీసులకు అప్పగించటం జరిగిందన్నారు. క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తారని అందుకే పోలీసులకి అప్పచెప్పటం జరిగిందన్నారు. జగన్ అండ్ బ్యాచ్ కి డ్రామాలు ఆడటం బాగా అలవాటుగా మారిందని, అందుకే కౌన్సిలర్లు దాచిపెట్టి కొత్త డ్రామా ఆడి మరోసారి అట్టర్ ఫ్లాప్ అయ్యారని ఎద్దేవా చేశారు. జగన్ కి లాగా సూట్ కంపెనీలు పెట్టే అలవాటు లేదన్నారు. బ్లూ మీడియాలో తనకి కంపెనీలు వున్నట్లు రాసిన ఆ కంపెనీలు ఎక్కడ వున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. దేశరాజకీయాల్లో టిడిపి కీలకపాత్ర టిడిపి ఆవిర్భావం నుంచి దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశంలోని పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ సంక్షేమ పథకాలకు బాటలు వేస్తే...సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేసి రాష్ట్రాన్ని ముందుకి నడిపిస్తున్నారని తెలిపారు. దేశంలో రెండు నదులు అనుసంధానం చేసి దేశానికి మార్గదర్శకుడిగా నిలిచిన నాయకుడు చంద్రబాబు నాయుడు అంటూ కొనియాడారు. ఇక ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# డిజిటల్ విధానంలో స్త్రీ నిధి రుణాల చెల్లింపులు




(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (యస్ఇఆర్ పి) మంత్రి, కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్ధతిలో చెల్లింపులు జరపడం వలన చాలా రోజుల సమయం వృథా అవడంతో పాటు, ఆర్థిక లావాదేవీలపై అవగాహనా లోపం, తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించాము వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురికావచ్చు తద్వారా వారిపై మరింత ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ మహిళల ఆర్థిక పురోగతిని మరింత వేగవంతం చేయడం కోసం, వారిని మైక్రో ఫైనాన్స్ భారిన పడకుండా కాపాడటం కోసం స్త్రీనిధి సంస్థ ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేయడం హర్షనీయంశం అని అన్నారు. డిజిటల్ విధానం లో స్త్రీ నిధి యాప్ ద్వారా చెల్లింపుల సౌకర్యాన్ని కల్పించడం ద్వారా లబ్ధిదారులకు మేలు చేకూరుతుందన్నారు. అంతేకాకుండా యస్ హెచ్ జి సభ్యులు నేరుగా ఈ యాప్ ను వాడేందుకు వారికి పూర్తి అవగాహన కల్పించే దిశగా స్త్రీనిధి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా యాప్ ను అమలులోకి తీసుకురావడానికి సీయస్ఆర్ ఫండ్స్ ద్వారా సహకరించిన బ్యాంకింగ్ భాగస్వాములను అభినందించారు. లావాదేవీలకు సంబంధించిన విషయంలో ఎలాంటి పొరపచ్చాలు జరగకుండా బ్యాంకు వారు జాగ్రత్త వహించాలని కోరారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంస్థ, బ్యాంకు అధికారులు, యస్ హెచ్‌జి సభ్యుల మధ్యన స్త్రీనిధి యాప్ ను ప్రారంభించారు. భవిష్యత్తులో ఈ స్త్రీనిధి యాప్ ను విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్ళడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రిగారి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవీ చేసి చూపించడం జరిగింది. డిజిటల్ విధానంలో రీపేమెంట్ యాప్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ యాప్ లో యూనియన్ బ్యాంకు ను భాగస్వామిగా చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. సెర్ప్, స్త్రీనిధి సంస్థలలో పోటుచేసుకుంటున్న విప్లవాత్మకమైన సాంకేతిక మార్పుతో గ్రామీణ మహిళలకు జరుగుతున్న ఆర్థిక మోసాలను అరికట్టవచ్చు అని తెలిపారు. అనంతరం సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ ఐఏఎస్ మాట్లాడుతూ స్త్రీనిధి, సెర్ప్ సంస్థలో అంతర్భాగమని, గ్రామీణ, పట్టణాలలో ఉన్న పేద మహిళల ఆర్థిక అభివృద్ధికి స్త్రీనిధి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి, సెర్ప్ విభాగాలకు చెందిన అధికారులు, బ్యాంకు అధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణానదిపై తాత్కాలిక మట్టి గట్టుకు గండి

### స్వయంగా పూడ్చుకుంటున్న గ్రామస్తుడు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణానది గర్భంలో ఉన్న పాత ఎడ్లంక గ్రామానికి రాకపోకల కోసం ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక మట్టి గట్టు ఇటీవల కురిసిన వర్షలకు గండి ఏర్పడటంతో గ్రామస్తులే స్వయంగా పూడ్చుకోవడం కనిపించింది. మండల పరిధిలోని పాత ఎడ్లలంక గ్రామం నది గర్భంలో ఉంటుంది ఆ గ్రామానికి వెళ్లాలంటే కచ్చితంగా కృష్ణా నది పాయను దాటి వెళ్లాల్సిందే కొద్దిపాటి వరద వచ్చిన ఆ గ్రామస్తులకు పడవే దిక్కు. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన నాయకులు ఎవరూ కూడా ఈ వైపు కన్నెత్తి చూడకపోవడం దురదృష్టం కరం. కృష్ణానది పాయలో కాజ్వే పూర్తిగా కొట్టుకుపోవడంతో గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బొబ్బ గోవర్ధన్ సహకారంతో తాత్కాలికంగా బుసక రహదారి ఏర్పాటు చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తాత్కాలిక రహదారికి గండ్లు ఏర్పడి ఆటోలు ఎడ్ల బండ్లు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో ఆ గ్రామస్తుడు నలిగల బాబూరావు తన సొంత ఖర్చులతో రహదారిలోని గండ్లకు బుసక మట్టితో లెవెల్ చేయించి తాత్కాలికంగా సమస్యకు పరిష్కారం చూపెట్టాడు కానీ, ఎడ్లంక వాసులకు శాశ్వత పరిష్కారం ఎప్పటికి లభిస్తుందో అని ఆ గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. అక్రమ మట్టి తోలకాల తాత్కాలిక గట్టు కూడా బలహీన పడుతుందని బాబూరావు తో పాటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ నేతలు తమ గ్రామానికి ఏ మేలు చేయకపోయినా పర్వాలేదు కానీ ఉన్న రహదారులను పాడు చేయకుండా ఉంటే అదే ఎంతో మేలని ఈ రహదారిపై ఏ విధమైన అక్రమ రవాణాలు జరగకుండా అడ్డుకుంటామని గ్రామస్తులు చెబుతున్నారు.

# యోగాంధ్ర స్ట్రీట్‌గా బీఆర్‌టీఎస్ రోడ్డు!



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 22, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి మార్గనిర్దేశంతో కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంతో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని.. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు-సత్యనారాయణపురం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఇందులో కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమని.. రోజూ యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతివృత్తం ఆధారిత యోగా సెషన్లతో పాటు వివిధ పర్యాటక ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని.. ఈ నెల రోజుల పాటు యోగాసనాల అభ్యసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా.. ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని.. జీవితాంతం యోగాను ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని, ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### మన చారిత్రక సంపదను సద్వినియోగం చేసుకోవాలి

**మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర**

యోగా అనేది భారతీయ వారసత్వ, చారిత్రక సంపద అని.. ఈ సంపదను సద్వినియోగం చేసుకొని.. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుకావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. యోగా అభ్యసనను ఏ ఒక్క రోజుకో పరిమితం చేయకుండా జీవితాంతం ప్రతిరోజూ యోగాను ఆచరించడం వల్ల కొత్త ఉత్తేజంతో మంచి ఫలితాలు సాధించొచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కె.షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగు అప్సర అవార్డ్స్, 20 సంవత్సరాల వేడుక..

**ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు!**




**అమరావతి, 22 మే మేజర్ న్యూస్ :** ప్రారంభించిన రోజునుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ తిరుగులేని ఛానల్గా ఎదిగింది జీ తెలుగు. మే 18, 2025కి విజయవంతంగా ఇరవై సంవత్సరాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతిష్ఠాత్మక జీ తెలుగు అప్సర అవార్డులను ప్రదానం చేసింది. వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ శనివారం, మే 24, 2025 సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది! అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. మంచు లక్ష్మీ తన డాన్స్తో అలరించగా, కోర్ట్ సినిమా ఫేమ్ శ్రీదేవి తన తల్లి గురించి పంచుకున్న విషయాలు అందరినీ కంటతడి పెట్టించాయి. రవి, సుధీర్ కలిసి డైరెక్టర్ సుకుమార్‌ను పలు సరదా ప్రశ్నలతో ఆటపట్టించారు. వ్యాపారంలో విజయవంతంగా రాణిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ ప్రతిష్ఠాత్మక మహిళా మార్గదర్శి అవార్డు అందుకున్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తన తండ్రి ఏఐ చిత్రాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సమంత 15 ఏళ్ల సినీ ప్రయాణాన్ని అద్భుతమైన ప్రదర్శన, కేక్ కట్టింగ్‌తో ఈ వేదికపై ఘనంగా జరుపుకున్నారు. 114 ఏళ్ల పద్మశ్రీ తిమ్మక్క ఎనభై సంవత్సరాల్లో 8000 చెట్లు నాటినందుకుగానూ ఈ వేదికపై సన్మానించారు. జీ తెలుగు తారలు చేసి నవదుర్గ ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది. మోనికా రెబా, హెబా పటేల్, శ్రీదేవి, రోషన్ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు. హృదయాలను హత్తుకునే క్షణాలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. డాన్స్ ప్రదర్శనలు, అవార్డ్స్ అందుకున్న అనంతరం పలువురు ప్రముఖుల భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# టాటా ఆల్ట్రోజ్ విడుదల




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ టాటా మోటార్స్ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్‌లో ఆల్ట్రోజ్‌ను విడుదల చేసింది. ప్రారంభ ధర రూ. 6.89 లక్షల వద్ద లభించే ఈ మోడల్, ఆకర్షణీయమైన డిజైన్, విలాసవంతమైన ఇంటీరియర్లు, అధునాతన టెక్నాలజీ, సరిపోలని భద్రత, థ్రిల్లింగ్ పెర్ఫార్మెన్స్‌ను సమ్మిళితంగా అందిస్తోందని, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు. పునఃరూపకల్పన చేసిన ఎక్స్‌టీరియర్, టెక్-రిచ్ క్యాబిన్, మెరుగైన కనెక్టివిటీ ఫీచర్లు, విస్తృత మల్టీ-పవర్‌ట్రెయిన్ ఎంపికలతో ఇందులో తొలిసారి ఏఎంటీ వేరియంట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఆల్ట్రోజ్, ప్రతి రోజువారీ ప్రయాణాన్ని ఒక ప్రత్యేక అనుభవంగా మార్చడానికి ఇంజనీరింగ్ చేయబడిందన్నారు. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ విభాగంలో టాటా ఆల్ట్రోజ్ ఇప్పటికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలిచింది, ఫైవ్ స్టార్ జీఎన్ సీపీ రేటింగ్ సాధించిన ఈ విభాగంలోని మొదటి, ఏకైక కారు కావడం ద్వారా, భద్రతా ప్రమాణాలకు కొత్త నిర్వచనాలను ఏర్పరచిందన్నారు. ఈ శక్తివంతమైన మౌలికంపై ఆధారపడుతూ, సరికొత్త ఆల్ట్రోజ్ ఇప్పుడు ప్రీమియం యొక్క ధైర్యవంతమైన కొత్త వ్యక్తీకరణను అందిస్తూ, సెగ్మెంట్‌లో ప్రీమియం అనుభవానికి కొత్త ప్రమాణాలను స్థాపిస్తోందన్నారు. సరికొత్త ఆల్ట్రోజ్, పెట్రోల్, సెగ్మెంట్‌లో ఏకైక డీజిల్ ఎంపిక,, టాటా మోటార్స్‌కు ప్రత్యేకమైన ఐ సీ ఎన్ జీ ట్విన్ సిలిండర్ టెక్నాలజీలో అందుబాటులో ఉంది అన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు





**నందిగామ, మే 22, మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో నీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమత్ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిరసించారు. గురువారం పల్లగట్టు గట్టుపై గల భక్తాంజనేయ స్వామి ఆలయంలో అర్చక స్వాములు సంపత్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు తిరువంజనాలు, అష్టోత్తర సహస్రనామ లక్ష మల్లెల అర్చన పూజలు వైఖానస సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. పల్లగిరి గట్టు జై భజరంగబలి జై హనుమాన్ నామస్మరణతో మారుమోగింది పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు, తొర్రగుడుపాడు, అడవి రావులపాడు, కూడలి, దాములూరు ఐతవరం కంచెలపాలు గ్రామాలలోని ఆంజనేయ స్వామి దేవాలయాలలో స్వామివారికి తిరువంజనం ప్రత్యేక అలంకరణలో అష్టోత్తర సహస్రనామం పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, నందిగామ రథం బజార్‌లోని దాసాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి తిరువంజనం అరటి పళ్ళు మామిడి పళ్ళు తమలపాకులతో ఆలయ అర్చక స్వాములు రత్నమాచార్యులు ఆదోచజాచార్యుల ఆధ్వర్యంలోఅష్టోత్తర సహస్రనామం పూజలు, సువర్చల సహిత ఆంజనేయస్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు అన్నప్రసాద విదరణ కార్యక్రమాలు జరిగాయి, ఆయా దేవాలయాల్లో భక్తులు బారులు తీరి ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

## పెదపారుపూడిలో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు



**పెదపారుపూడి మే 22 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లోని దేవాలయాల్లో గురువారం హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయా లు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆంజనేయస్వామి ఆల యాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభించి రక్షాబంధన, అఖండ దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో ప్రసిద్ధిగాంచిన మండల కేంద్రమైన పెదపారుపూడిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో లక్ష్మోజి ఆధ్వర్యంలో రెండువేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. యలమర్రు గ్రామములోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో ఉదయం నుండి స్వామి వారికి జరిగిన పూజా కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సూరపనేని వెంకట సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి రమేష్ తదితరులు పాల్గొని స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న కుమార్ రాజా



**పమిడిముక్కల మే 22 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ, అన్న సమారాధన కార్యక్రమాలలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కుమార్ రాజాకు ఆశీర్వచనం అందించారు.




## మెగా సమ్మర్ సెలబ్రేషన్ ప్రకటించిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఈ సీజన్ కోసం తమ మెగా సమ్మర్ సెలబ్రేషన్‌ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుంది. మెగా సమ్మర్ సెలబ్రేషన్ లో భాగంగా తమ కస్టమర్-ఫస్ట్ సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది.

## పిసిఓఎస్‌తో ఇబ్బందిపడేవారికి అనువైన అల్పాహారాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఓఎస్) కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మహిళలను ఇది అధికంగా ప్రభావితం చేస్తుంది. పిసిఓఎస్ తో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడటంతో పాటుగా మొత్తం ఆరోగ్యం, జీవక్రియ, బరువును ప్రభావితం చేస్తుంది. పిసిఓఎస్ బారిన పడినవారు తమ జీవనశైలి మార్పులు చేసుకోవటం ముఖ్యమైనప్పటికీ, తాము తీసుకునే ఆహారానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. పోషకాలతో నిండిన ఆహారం ఆరోగ్యాన్ని తెస్తుంది. ఆ తరహా ఆహారంలో బాదం ఒకటి. ఇవి రోజంతటికీ అవసరమైన శక్తిని అందిస్తాయి. న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్‌కేర్ యొక్క రీజినల్ హెడ్ రితికా సమద్దర్, పిసిఓఎస్ బారినపడిన వారికి అనువైన, మరీ ముఖ్యంగా ఉదయం పూట సులభమైన, ఆరోగ్యకరమైన అల్పాహార ఎంపికలను సిఫార్సు చేస్తున్నారు. బాదం, ఓట్ మిల్క్ బ్రేక్‌ఫాస్ట్ స్మూతీ, క్వినోవా ఉప్మా, బాదంపప్పు పిండి పాన్ కేక్, ఆరోగ్యకరమైన మూంగ్ దాల్ చిల్లా, టాపింగ్స్‌తో హోల్ వీట్ టోస్ట్ లు పిసిఓఎస్ తో ఇబ్బందిపడేవారికి అనువైన అల్పాహారాలుగా పేర్కొన్నారు.

## ఫ్యామిలీ ప్లాన్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తోన్న వి




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ టెలికాం ఆపరేటర్ అయిన వి, ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లలో కొత్త యాడ్-ఆన్ ఫీచర్‌ను తీసుకువచ్చింది. దీనిలో ప్రతి సభ్యునికి కేవలం రూ.299 అదనపు మొత్తంతో మొత్తం 8 మంది సెకండరీ సభ్యులను మీ ప్రస్తుత ఫ్యామిలీ ప్లాన్‌కు జోడించవచ్చు. కస్టమర్‌లు వి యాప్ ద్వారా వారి ప్రస్తుత వి ఫ్యామిలీ ప్లాన్‌కు కుటుంబ సభ్యులను జోడించడానికి అనుకూలమైన మార్గాన్ని అందిస్తుంది. దీని ద్వారా సభ్యులందరూ అత్యుత్తమ ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు. వి యొక్క కొత్త యాడ్-ఆన్ ఫీచర్ తో, ఈ ప్లాన్‌లో భాగమైన ప్రతి సభ్యునికి 40 జిబి హై-స్పీడ్ నెలవారీ డేటా లభిస్తుంది. కనెక్షన్‌కు రూ.299తో, ఇది మార్కెట్లో అత్యంత సరసమైన ఎంపికలలో ఒకటిగా నిలువటంతో పాటుగా అద్భుతమైన విలువ, సౌలభ్యాన్ని అందిస్తుంది.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్న వితరణ



**నందిగామ, మే 22, మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా కొండూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకములు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదములు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తోట నాగమల్లేశ్వరరావు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పుల్లేటి కాలువ విస్తరణ పనుల కోసం కమీషనర్‌ను కలిసిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె

విజయవాడ మేజర్ న్యూస్ : తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పుల్లేటి కాలువ విస్తరణ పనుల గురించి కమిషనర్ ధ్యానచంద్రను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గం శాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ గురువారం కలిశారు. 3వ డివిజన్‌లోని గుణదల పంచాయితీ ఆఫీస్ పోస్టాఫీస్ ఏరియాల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గం శాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ పర్యటించి పుల్లేటి కాలువ సమస్యను పరిశీలించారు. అనంతరం సమస్యను త్వరగా పరిష్కరిచటం కోసం ప్రజాప్రతినిధులు ఇద్దరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో కమిషనర్ ధ్యానచంద్ర సమావేశం నిర్వహించారు. పుల్లేటి కాలువ డ్రెన్ నిర్మాణం చేపట్టడానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే నగరంలో వీధి వ్యాపారస్తుల సర్వేతో వీధి వ్యాపారస్తుల వివరాలు సేకరిస్తున్నామని, సర్వే పూర్తయిన అనంతరం వారికి గుర్తింపు కార్డులను జారీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రెడ్ జోన్, గ్రీన్ జోన్, యాంబర్ జోన్ ను, గుర్తిస్తున్నట్లు వివరించారు. నగరంలో బంగారు కుటుంబాలకు కోసం డివిజన్ కి 5 కుటుంబాలను ఎంపిక చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కమిషనర్ కి సూచించారు. ఈ సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో ఇబ్బంది పడకుండా చూసుకోండి



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : అన్న క్యాంటీన్‌లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం గాంధీజీ మహిళా కళాశాల వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్న కాంటీన్ లో ఆహారం సేవించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఎటువంటి మరమ్మతులు ఉన్నా వెంటనే చేయించాలని, నగరపాలక సంస్థ పరిధిలో గల అన్నా క్యాంటీన్లలో ఎటువంటి సమస్య తలెత్తకూడదని. అందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.

## మంచినీటి చెరువుకు బోర్వెల్ పనులు ప్రారంభం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు మండలంలోని చంద్రాల శివారు సింగలూరు గ్రామ మంచినీటి చెరువుకు నీటిని నింపే నిమిత్తం బోర్ వెల్ పనులను గురువారం ప్రారంభించారు. సింగలూరు గ్రామస్తుల సహకారంతో జరిపించే బోర్వెల్ పనులను ఆదర్శ సింగలూరు గ్రామ నిర్మాణకులు డాక్టర్ బందారు శ్యామ్ కుమార్, సరస్వతి దంపతులు పూజలు జరిపించారు. కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ కలిశెట్టి అర్జున రావు, కార్యదర్శి చాపరాల రాజేష్, సింగలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుల్లేటి కట్ట డ్రైయిన్ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపిస్తాం

**వైసీపీ తన పాలనలో విజయవాడ అభివృద్ధిని పట్టించుకోలేదు**

**3వ డివిజన్‌లో పర్యటించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ : తూర్పు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల్లో ఒకటైన పుల్లేటి కట్ట డ్రైయిన్, రోడ్డు సమస్యకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గుణదల పంచాయితీ ఆఫీస్, పోస్టాఫీస్ ఏరియాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి గురువారం పర్యటించారు. కార్పోరేషన్ పట్టణప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాటుగా స్థానికులతో కలిసి పుల్లేటి కట్ట రోడ్డును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే నగరంలోని రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. 2014వ సం.లో సీఎం చంద్రబాబు నగరంలోని డ్రైయి నేజీ వ్యవస్థను మెరుగుపర్చడానికి స్ట్రామ్ వాటర్ నిధులను సుమారు రూ. 450 కోట్లను కేంద్రం నుంచి తీసుకువచ్చారని చెప్పారు. ఆ నిధులతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పనులు కూడా చేపట్టామన్నారు. 2019వ సంవత్సరంలో ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆ స్ట్రామ్ వాటర్ నిధులతో చేపట్టిన పనులను ముందుకు సాగనివ్వలేదన్నారు. ఆ నిధులను ఏమీ చేశారో కూడా తెలియని పరిస్థితి అన్నారు. అందువల్లనే ఇప్పుడు చిన్నపాటి వర్షానికి సైతం నగరంలోని కాలనీలు జలమయం అవుతున్నాయన్నారు. ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో విజయవాడ నగరం అభివృద్ధి గురించి అస్సలు పట్టించుకోలేదన్నారు. నగరంలోని డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపరచడనికి కూటమి ప్రభుత్వం మళ్ళీ చర్యలను చేపట్టిందన్నారు. అందులో భాగంగా పుల్లేటి కట్ట డ్రైయిన్‌తో పాటుగా రోడ్డును విస్తరించడం ద్వారా చాలా వరకు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. అందుకోసం కాలనీలోని కొన్ని రహదారులను తాత్కాలికంగా మూసి వేయాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయని, అందుకు కాలనీ వాసులు తమకు సహకరిస్తామని చెప్పారన్నారు. డ్రైయిన్‌తో పాటుగా రోడ్డును విస్తరించడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రోడ్డు రెండు వైపులా విస్తరిస్తామని ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్‌తో సమావేశం నిర్వహించనున్నామని ఎంపీ చెప్పారు. ఇ.ఎస్ ఐ ఆసుపత్రి నుంచి రమేష్ హాస్పిటల్ వరకు ఈ డ్రైయిన్ నిర్మాణం చేస్తామన్నారు. డ్రైయిన్ సరిగా ఉండటం వల్ల మురుగునీరు నిల్వ ఉండదని దీనివల్ల స్థానికులకు ఆరోగ్య సమస్యలు రావని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ 2014వ సంవత్సరంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ట్రామ్ వాటర్ నిధులతో నగరంలో డ్రైనేజీల వ్యవస్థను మెరుగు పర్చడానికి చర్యలు చేపట్టి నిధులను కూడా సమకూర్చారని చెప్పారు. ఆ సమయంలోనే పనులు కూడా చేపట్టామన్నారు. నగరంలోని డ్రైయినేజీ సమస్యలను పరిష్కరించడానికి ఎన్ని కోట్ల రూపాయలు అయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. పుల్లేటి కట్ట డ్రైయిన్ విస్తరించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. డ్రైయిన్, రోడ్డు విస్తరణ అంశంపై మున్సిపల్ కమీషనర్‌తో పాటుగా ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించి పరిష్కార మార్గం చూపుతామని అన్నారు. పుల్లేటి కట్ట డ్రైయిన్ సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్విత పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవనకుమార్, శాలివాహన కుమ్మరిసంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పెరిపి ఈశ్వర్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి తెలుగుదేశం ఉపాధ్యక్షులు చలసాని రమణ, 2వ డివిజన్ ప్రెసిడెంట్ దాసరి గాబ్రియేల్, టిడిపి నాయకులు ఎలయంచిలి పండు, రగని సాయి,భాస్కర్, జనసేన నాయకులు గుత్తికొండ కృష్ణమోహన్, సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఏసీపీ మోహన్‌బాబు, ఈఈ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# వివాహితికి మేమున్నాం సేవా సంస్థ ఆర్థిక సాయం



పెడన, మేజర్ న్యూస్ : స్థానిక ఐదవ వార్డులో నివాసం ఉంటున్న బోదాసు అనూష గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుందని అక్కడ స్థానికులు మా సంస్థకు తెలియజేయడంతో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు పదివేల రూపాయలు నగదును మండల తహశీల్దార్ అనిల్ కుమార్ చేతులు మీదుగా అందించడం జరిగిందని మేమున్నాం సేవా సంస్థ చైర్మన్ వీణం శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దారు అనిల్ కుమార్ మాట్లాడుతూ అనూష తల్లి తండ్రి కోల్పోయిన అనాధ అని చెబుతూ గన్నవరం కేర్ అండ్ షేర్ అనాథాశ్రమంలో పెరిగి పెద్దయి ప్రేమ పెళ్లి చేసుకుని గత రెండు సంవత్సరాలాగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో కొంత నగదును ఆర్థిక సహాయం కింద సహృదయంతో మేమున్నాం సేవా సంస్థ వారు కోరిన పిద్దప తన చేతుల మీదగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఆమెకు ఒక కుమార్తె కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేమున్న సేవా సంస్థ సభ్యులు సింగరాజు ప్రకాశరావు,కొలుకుల శ్యామ సుందరరావు, కమాల్ భాషా, నల్ల సాయి బాబు,పట్టిసపు పవన్ కళ్యాణ్,పిచ్చుక విజయ్, పుమ్మిటి లింగేశ్వరరావు, అతావుల్ల తదితరులు ఉన్నారు.

# 25న కాపు సంస్మరణీయుల విగ్రహాల ఆవిష్కరణ

**మంత్రులు, ఎంపి, ఎంఎల్ఏలు అతిథులుగా 21 లక్షలతో విగ్రహాల సముదాయ నిర్మాణం**



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : 21 లక్షల రూపాయలతో నిర్మించిన కాపు సంస్మరణీయుల విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం మే 25 ఆదివారం సాయంత్రం 4గంటలకు జరుగునని గుడ్లవల్లేరు కాపు సేవా సమితి తెలిపింది. గుడ్లవల్లేరు వైఎస్సార్ వంతెనపై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విజయనగర సామ్రాజ్య ధీశుడు శ్రీకృష్ణ దేవ రాయలు, కాపు రాజకీయోద్యమ ప్రదాత వంగవీటి మోహన రంగారావు(రంగా), విశ్వనట చక్రవర్తి సామర్ల వెంకట రంగారావు(ఎస్వీ రంగారావు) ల విగ్రహాలను వంగవీటి వారసులు, మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ ఆవిష్కరించనున్నారని, విగ్రహముల సముదాయంను ప్రముఖ రాజకియవేత్త, మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభనేని వెంకట్రావు ప్రారంభించనున్నారు. అదేవిధంగా విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భ, ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ లు, విశిష్ట అతిథులుగా పెడన ఎంఎల్ఏ కాగిత కృష్ణప్రసాద్, పామర్రు ఎంఎల్ఏ వర్ల కుమార్ రాజా, ఎపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎపి గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కృష్ణా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శి చిరుగుడు రాంప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, గుడివాడ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావులు, గౌరవ అతిథులుగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, మండల టీడీపీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, మండల జనసేన అధ్యక్షులు తోట చిన్నారి, గుడ్లవల్లేరు ఏఎంసి చైర్మన్ పొట్లూరి రవి, కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి పేర్ని జగన్ తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని, కాపు సంఘీయులు, ప్రజలు పాల్గొని విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవంను జయప్రదం చేయాలని గుడ్లవల్లేరు కాపు సేవా సమితి ప్రముఖులు ముప్పిరిశెట్టి శ్రీహరి, చిలంకుర్తి వెంకటేష్, సనకా వెంకట్రామయ్య(నాని), మిరియాల రాజేంద్ర ప్రసాద్(ఎంఆర్పీ) తదితరులు కోరారు.

# వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలు






**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి వేడుకలను అవనిగడ్డ మండలంలో వాడవాడలా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని ఆంజనేయస్వామి ఆలయాలలోనూ స్వామివారిని ప్రత్యేకంగా, తమలపాకులు, వడ మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆలయాలలో భక్త బృందాలు వారు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. మండల కేంద్రమైన అవనిగడ్డ గాలిగోపురం ఆవరణలో కొలువై ఉన్న సువర్చల సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించగా ఆలయ పండితులు దీవి వాసుదేవ సీతారామ కృష్ణ నరసింహమూర్తి, గట్టు కళ్యాణ సుందరంలు విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లును ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ పర్యవేక్షించారు.

**వంతెన సెంటర్లో.....** స్థానిక వంతెన సెంటర్లో కొలువైయున్న ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయానికి వేకువజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

**9వ వార్డులో....** స్థానిక తొమ్మిదో వార్డులోని అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాదాపు 3,000 మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్త బృందం చెయ్ 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

**వేకనూరులో..** మండల పరిధిలోని వేకనూరు వంతెన సెంటర్లో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకల ను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గత 108 రోజులుగా భక్తులు నిర్వహిస్తున్న 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ముగింపు సందర్భంగా హనుమాన్ జయంతి పురస్కరించుకుని భక్త బృందం ఆధ్వర్యంలో 5000 చాలామంది భక్తులకు భారీగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**అశ్వరావు పాలెంలో...** మండల పరిధిలోని అశ్వరావుపాలెం కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గత 107 రోజులుగా ప్రతిరోజు 108 సార్లు చేస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం శుక్రవారంతో ముగియనుండగా గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి లక్షా ఎనిమిది వడల దండతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. సందర్భంగా దాదాపు పదివేల మంది భక్తులకు అన్న సందర్భంగా చేశారు.

# వాడవాడలా ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరంలో వివిధ దేవాలయాల్లో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పరాస్ పేటలో వేంచేసి ఉన్న శ్రీ సువర్చల సమేత ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఉదయం నుండి భక్తులు అశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో తిక్కశెట్టి వీర వెంకట మోహన రావు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవస్థాన తనిఖీ అధికారికి ఖగ్గా శ్రీనివాసరావు, ఈవో మోహన రావు ప్రత్యేకంగా అలంకరించిన ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులకు ప్రథమ పూజ నిర్వహించారు. తెల్లవారుజాము నుండి నిత్య హోమం బలిహరణ కార్యక్రమం విశేష అభిషేకం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు నిత్య హోమం, బలిహరణ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామిని తమలపాకులతోనూ, ఫల పుష్పాలతోనూ అలంకరించారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఈవో మోహన్ రావు దగ్గరుండి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.



భక్తులకు ప్రసాదాలను అందించారు.స్థానిక ఈడేపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అప్పాలను నివేదించారు. స్థానిక ఫతుల్లాబాదు, రుస్తుంబాదా శివాలయం, చిలకలపూడి గోడౌన్స్ దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని హనుమ దేవాలయాలన్నీ, హనుమనామస్మరణతో పులకించాయి.

# జిల్లా సర్వసభ్య సమావేశంలో రగడ





## జడ్పీటీసీలు ఎంపీటీసీలు సభ నుండి బాయికాట్

## పోడియం దగ్గర ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, తీవ్ర నిరసన

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం జరగవలసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభమైన వెంటనే పోడియం దగ్గర ఎంపీటీసీలు జడ్పీటీసీలు తీవ్ర నిరసన తెలిపారు. ఎంపీటీసీలు జడ్పీటీసీలు సభని బాయికాట్ చేసి సమావేశ మందిరం బయట నినాదాలు చేశారు. అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా తమకు చెల్లించవలసిన గౌరవ వేతనాన్ని ఇంతవరకు చెల్లించకపోవడం దారుణమన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి జీతభత్యాలు తీసుకోవడం లేదా? అని ప్రశ్నించారు. మాపై ఎందుకు ఈ వివక్ష అని ఎలుగెత్తి చాటారు. గత రెండు సం.లుగా బకాయి పడ్డ నెలవారీ గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశం ప్రారంభమైన వెంటనే సభ నుండి బయటకు వచ్చి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తమ నిరసనను తెలిపారు. దీంతో సభలో ఏ విషయాలు చర్చించక పోడియం పైనే జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, విజయవాడ కలెక్టర్ లక్ష్మీషా, ఏలూరు సబ్ కలెక్టర్ తదితరులు వేచి చూశారు. సభలో కూర్చొమని జడ్పిటిసి లను, ఎంపీటీసీలని అభ్యర్థించినా వినకుండా ప్రజా ప్రతినిధులు బాయికాట్ చేసారు.సభలో ఏ విషయాలు చర్చించకుండా మౌనంగా ప్రజా ప్రతినిధుల కోసం అధికారులు ఎదురుచూడడం గమనార్హం. జిల్లా పరిషత్ సీఈవో బయటకు వెళ్లి ప్రజా ప్రతినిధులను అభ్యర్థించినా ఎంపీటీసీలు జడ్పీటీసీలు లోపలికి రాకుండా బయటికి వెళ్లిపోయారు. దీంతో జిల్లా అధికారులు అయోమయంలో పడిపోయారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక మీడియాతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎంపీటీసీలకు జడ్పీటీసీలకు గౌరవ వేతనాన్ని చెల్లించడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి ఉందని తెలియజేశారు. తాము ఎప్పటికప్పుడు అడుగుతున్నప్పటికీ, ఇదిగో అదిగో అని కాలయాపన జరుగుతోంది తప్ప, సకాలంలో జీ తభత్యాలు అందడం లేదని తెలిపారు. అలాగే ఏ కార్యక్రమాలకి ప్రోటోకాల్ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మొత్తానికి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సభ్యులు ఎవరూ లేకపోవడం వల్ల కార్యక్రమాలు జరగకుండా వెలవెల బోయింది.

## త్వరలో పక్కా డ్రైనేజీ నిర్మాణం : కమిషనర్ రమణ బాబు

### నేటి దినపత్రిక వార్తకు స్పందన



**నందిగామ, మే 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని రామన్నపేట రోడ్డులో అమ్మ స్కానింగ్ సెంటర్ సమీపంలోలో గురువారం నాడు నేటి దినపత్రిక సూర్య పత్రికలో ప్రచురింపబడిన చినుకు పడితే చెరువుగా మారుతున్న రహదారి అనే శీర్షిక పై కమిషనర్ రమణ బాబు స్పందించారు. వెంటనే నీటిని డ్రైనేజీలోకి తరలించారు.గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు రామన్నపేట రోడ్డు రెండు పక్కల సుమారు మూడు కోట్ల రూపాయలతో డి పి ఆర్ తయారుచేసి పంపించడం జరిగింది. త్వరలో నిర్మాణ అనుమతి వచ్చిన వెంటనే డ్రైనేజీ నిర్మిస్తామన్నారు. వేసవికాలం సందర్భంగా మంచి నీటి సరఫరా మీద దృష్టి పట్టణంలో తాగునీటి కొరత లేకుండా చూస్తున్నామన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నేరుగా కమిషనర్ ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

## సబ్సిడీతో అందించే ఎరువుల పంపిణీని సద్వినియోగం చేసుకోండి : గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం 50% సబ్సిడీతో రైతులకు అందించే పచ్చి రొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకుని తమ పంటలను పరిరక్షించుకోవాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. గురువారం అరిసేపల్లి గ్రామ పంచాయతీలోని చిట్టి పాలెం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద 50% రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చెపట్టారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు భూసారం పెంపొందించుకోవడానికి పచ్చి రొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని నేల గుల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. మండల వ్యవసాయ శాఖ ఏ.వో. హారిక మాట్లాడుతూ నేలలో ఉపయోగకరమైన సూక్ష్మజీవుల వృద్ధి జరుగుతుందన్నారు. రసాయినిక ఎరువులు వాడకంను తగ్గించుకోవడానికి పచ్చి రొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని, రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం సబ్సిడీపై అందించే ఎరువులను వాడి వారి పంటను అభివృద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.హారిక తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్(నాని) మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి, క్లస్టర్ ఇంచార్జి తలారి సోమశేఖర్, అరిసెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అమ్మిరెడ్డి శివయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటం మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు అమ్మిరెడ్డి శివ,పామర్తి లక్ష్మణ, చిట్టి బొమ్మ వనరాజు,బసవయ్య,పాండురంగారావు, ఏ ఈ ఓ లు, వి ఏ. ఏ. లు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

## శ్రీయోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి భూములకు కౌలు వేలం పాటలు



**జగ్గయ్యపేట/ వేదాద్రి మేజర్ న్యూస్:** వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగినయున్న ఎన్.టి.ఆర్ జిల్లా, వత్సవాయి మండలం, భీమవరం గ్రామములోని సర్వే నెం.60 లో య. 19.32 సెంట్లు దేవస్థానం చెందిన మెరక భూమి కౌలుకు ది. 27-05-2025 మంగళవారం మధ్యాహ్నం గం. 2ల నుండి భీమవరం గ్రామములోని శ్రీ రాజగోపాల స్వామి వారి దేవాలయ ప్రాంగణములో దేవదాయ శాఖ ఉన్నాతాధికారులు సమక్షంలో సీల్డ్ టెండరు-కం-బహిరంగ కౌలు వేలం పాటలు నిర్వహించబడునని, ఆసక్తి గలవారు ధరావత్తు చెల్లించి వేలము పాటలలో పాల్గొనవచ్చునని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసినారు.

## నేడే కృష్ణాజిల్లా మినీ మహానాడు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహానాడు కార్యక్రమం మే 27 28 29 కడపలో జరుగుతున్నందున ఆ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహ కృష్ణాజిల్లా మినీ మహానాడు కార్యక్రమాన్ని మే 23 వ తారీఖున అనగా రేపు ఉదయం 10 గంటలకు మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ లో గల సత్య కన్వెన్షన్‌లో జరుగుతుందని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు కొనకళ్ళ నారాయణరావు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కృష్ణాజిల్లాలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల్లో నియోజవర్గ మినీ మహానాడు కార్యక్రమాలు జరిగాయని వాటికి విశేషణ ఆదరణ లభించిందని అలాగే రేపు అనగా 23వ తారీఖున కృష్ణాజిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని కూడా జిల్లా నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తరాల వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరు అని తెలిపారు.

## బ్రాహ్మణ సమస్యల తీర్మానం యనమలకు అందజేత



**నందిగామ, మే 22, మేజర్ న్యూస్:** పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు వారిని వారి నివాసంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బ్రహ్మశ్రీ వేమూరి ఆనంద్ సూర్య ఆదేశాల మేరకు బ్రాహ్మణ బృందం మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల జరగబోవు మహానాడులో బ్రాహ్మణ సమస్యలపై చేయవలసిన తీర్మానాల పత్రాన్ని వారికి అందజేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి దృష్టికి తీసుకువెళ్లి మహానాడులో తీర్మానాలు అమలు చేసే విధంగా చేయమని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యుడు ప్రకాష్ నందిరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాచారి విజయలక్ష్మి, రాష్ట్రమహిళా కార్యదర్శి కల్పన నందిరాజు, సోషల్ మీడియా చీఫ్ కోఆర్డినేటర్ కాశీనాధుని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఆశా వర్కర్లకు నివాళులర్పించిన సిఐటియు నాయకులు



**పమిడిముక్కల మే 22 మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన ఆశా వర్కర్లకు ఆశ వర్కర్ల యూనియన్, సిఐటియు నాయకులు బుధవారం ఘనంగా నివాళు లర్పించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని తాడంకి, గోపువాని పాలెం గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు మరణించిన విషయం తెలిసిందే. బుధవారం మృతి చెందిన ఆశా కార్యకర్తలకు నివాళులర్పించిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కళ్ళం వెంకటేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ధనశ్రీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శివ నాగేంద్ర, ఆశా వర్కర్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వరూప, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ.గంగాధర్, హేమలత, డి.కోమలి తదితరులు ఉన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా జ్వాల ప్రసాద్ ప్రత్యేక పూజలు



**నందిగామ, మే 22, మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా అనాసాగరం ఆంజనేయస్వామి దేవాలయం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నేత అమ్మినేని జ్వాల ప్రసాద్ కు ఆలయంలో గుండాల బాలాజీ, అర్చకులు సుబ్బయ్య శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జ్వాల ప్రసాద్ దేవలయ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా కెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ అచివర్స్ డే




### ఉద్యోగమే చివరి అవకాశం కాదు... ఎంపీ వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థికి ఉద్యోగమే చివరి అవకాశం కాదు అని, రెడ్ బస్ వ్యవస్థాపకుడు ఫణీంద్ర శర్మ,రెడ్డి లాబ్స్ వ్యవస్థాపకులు అంజిరెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మరింత ఎత్తుకు ఎదగాలని పార్లమెంట్ సభ్యులు బాలశౌరి పేర్కొన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ అచివర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పండగకు ఇంటికి వెళ్లేందుకు బస్ టికెట్ దొరకలేదని, తనకు లాగా మరొకరు ఇబ్బంది పడకూడదని ఐదు లక్షల రూపాయలు తో రెడ్ బస్ సంస్థను స్థాపించి ఎనిమిది వందల కోట్ల కు ఆ సంస్థను విక్రయించిన ఫణీంద్ర శర్మ ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఐడిపిఎల్ సంస్థలో చిన్న ఉద్యోగం చేసుకునే అంజి రెడ్డి ఆ ఉద్యోగం తో సంతృప్తి చెందక రెడ్డి లాబ్స్ ఫార్మా కంపెనీ స్థాపించి వేలకోట్ల టర్నోవర్ సాధిస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విజయాలు ఒక రోజులో రావు అని, పట్టుదల, క్రమశిక్షణ తో సాధించవచ్చని చెప్పారు. కృష్ణా విశ్వవిద్యాలయం లో అథ్లెటిక్ ట్రాక్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, టెన్నిస్ కోర్టు నిర్మాణం కోరుతూ కేంద్ర ప్రభుత్వం కు ప్రతిపాదనలు చేయడం జరిగింది అని వాటి సాధనకు కృషి చేస్తానని సభా ముఖంగా ప్రకటించారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ చిన్న కుటుంబంలో జన్మించిన తాను విద్యను నమ్ముకునే ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆటకాయి వ్యవహారాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రారంభోపన్యాసం చేస్తూ రెండున్నర లక్షల నుండి నాలుగు లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. వ్యక్తిగత నైపుణ్యం పెంచుకుంటే మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య వై కే సుందర కృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్, పలు విభాగాల ఆచార్యులు, సహాయ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం చేసి వారి చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు. తొలుత డా బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం కు ఎంపి బాలశౌరి, ఎస్ పి గంగాధరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో జయంతి ఉత్సవాలు



**పామర్రు మే 22 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం ఉండ్రపూడి - పోలవరం అడ్డ రోడ్ వద్దగల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి పి.వి.ఎన్.వి. ప్రసాదరావు ఆధ్వర్యంలో ఉదయం 108 లీటర్ల ఆవుపాలతో స్వామివారికి పాలాభిషేకం, అనంతరం ప్రత్యేక పూజలు, లక్ష తమలపాకుల పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం అందించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి పివిఎన్వి ప్రసాదరావు ఎమ్మెల్యే కుమార్ రాజా కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయంత్రం వీరాంజనేయ స్వామి- సువర్చలా దేవిల శాంతి కళ్యాణం నిర్వహించారు.





## దివిసీమలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి వేడుకలలో భాగంగా దివిషయంలోని పలు ప్రాంతాలలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర అవనిగడ్డ వంతెన సెంటర్లో గల ప్రసన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం నుండి బయలుదేరి బందలాయి చెరువు, అశ్వరావు పాలెం, మోదుమూడి గ్రామాలలోని హనుమాన్ ఆలయాలను దర్శించుకొని కొత్త ఎడ్లంకలోని అభయాంజనేయ స్వామి వారి ఆలయం వరకు కొనసాగించి ముగించారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న సమారాధనలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా మత మందిర్ సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ, చల్లపల్లి ప్రకండ ఉపాధ్యక్షులు గరికిపాటి వీరాంజనేయులు, మోపిదేవి మండల ఉపాధ్యక్షులు అర్జా ఏడుకొండలు, జీవి నగరాయలు, కోలా శ్రీమన్నారాయణ, బచ్చు శ్రీహరి, మరణం లంకె యుగంధర్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ప్రత్యేక పూజలు, హోమం



**పామర్రు మే 22 మేజర్ న్యూస్:** లోకకళ్యాణార్థం నిర్వహించే యజ్ఞ యాగాదులు, పూజలు సత్ఫలితాలు ఇస్తాయని ప్రముఖ వేద పండితాచార్యులు చలమచర్ల మురళీకృష్ణ ఆచార్యులు అన్నారు. పామర్రు పట్టణంలోని శివాలయం ప్రాంగణం లో కీర్తిశేషులు తాడిశెట్టి పూర్ణయ్య - వెంకటేశ్వరమ్మ గార్ల తనయుడు కీర్తిశేషులు నాగేశ్వరరావు(పాము) వంశస్థులు నూతనముగా నిర్మించిన శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం రెండో రోజుకు చేరుకున్నాయి. చలమచర్ల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో హోమాలు, యజ్ఞాలు, కలశ గ్రామోత్సవం తో పాటు స్వామివార్లకు ధాన్యాది వాసం, ఇతర ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు ఆలయ వ్యవస్థాపకులైన తాడిశెట్టి సాంబశివరావు - పద్మజ, తాటిశెట్టి సత్యనారాయణ - ఉషారాణి, మధు శేఖర్ - దివ్య భారతి, తాడిశెట్టి సతీష్ - పావని, శనక్కాయల కళ్యాణ్- ప్రశాంతి, కలకొండ చిరంజీవి - నీలిమ, వార్డు సభ్యురాలు అల్లంశెట్టి లావణ్య - పవన్ కుమార్, శివ సాయి కుమార్ - రాణి, ఆరేపల్లి గోపి - ప్రియాంక, బొగ్గరపు సాయి బాబు -సుభద్ర, శ్రీనివాసు - రమాదేవి దంపతులచే ఈ ప్రత్యేక హోమాలు, పూజారికాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు క్షీరాభిషేకాలు, పంచామృత అభిషేకం శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా మురళి కృష్ణమాచార్యులు అనుగ్రహ భాషణం చేస్తూ ప్రతి పల్లెలో హిందూ ధార్మికత పెంపొందింప చేసేందుకు దేవాలయ నిర్మాణాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి గ్రామం అయ్యప్ప నామస్మరణలతో ఓ ధర్మరాజ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రత్యేక పూజ ఏర్పాట్లను మాగంటి వెంకటరత్నం నాని గురుస్వామి, కలకొండ అంజిబాబు గురుస్వామి, ఉప్పలపాటి వెంకటరత్నం గురుస్వామి, వెంకటేశ్వరరావు గురుస్వామి లతోపాటు పామర్రు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు బొమ్మిశెట్టి చంద్రమౌళి శ్రీధర్, తాళ్లూరి నరేష్, సురేష్, జల్లి గణేష్, ఘంటసాల సాయిరాం, అల్లాడి రాజేష్, చల్లపాటి లీలా కృష్ణ ప్రసాద్, తాడిశెట్టి బాల వెంకటపూర్నేష్, దూళిపూడి నకుల్, తాడిశెట్టి సోని, సౌమ్యప్రియ, చక్రికావల్లి, ప్రణవ్, కాకర్ల శివశంకర్, శ్రీహరి, రాజులపాటి శ్రీనివాస్, బిందుల శ్రీను పర్యవేక్షించారు.

గ్రాండ్ మాస్టర్స్ ప్రజ్ఞానంద, వైశాలి భాగస్వామ్యంతో..

# క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ' ప్రారంభం

## 24 నుంచి 30 నగరాలలో ప్రచారం

## ప్రతిరోజూ వీఆర్ హెడ్‌సెట్‌తో సహా ఎన్నో ఉత్తేజకరమైన బహుమతులు



**విజయవాడ, మే 22, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో పదునైన ఆలోచనలు రేకెత్తించడమే లక్ష్యంగా గ్రాండ్ మాస్టర్స్ ప్రజ్ఞానంద, వైశాలి భాగస్వామ్యంతో దేశంలో ప్రముఖ నోటుబుక్, స్టేషనరీ బ్రాండ్ క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ'ని ప్రారంభించింది. ఈనెల 24వ తేదీ నుంచి 30 నగరాలలో దీని కోసం ప్రచారం చేయనున్నారు. ఈ ప్రచారంలో గ్రాండ్ మాస్టర్స్ ఇద్దరూ పాల్గొంటున్నారు. ఈ పోటీలో పాల్గొనే వారు హాంగ్‌కాంగ్ డిస్నీల్యాండ్ సందర్శించే అవకాశంతో పాటు ప్రతిరోజూ వీఆర్ హెడ్‌సెట్‌తో సహా ఎన్నో ఉత్తేజకరమైన బహుమతులు గెలుచుకునే అవకాశం కలదు. విద్యార్థులు ప్రతి రోజు ప్రపంచ ప్రఖ్యాత చెస్ గ్రాండ్ మాస్టర్లతో కలిసి ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ ఆడవచ్చు. క్లాస్‌మేట్ నోటుబుక్స్‌లోని ప్రజాదరణ పొందిన చివరి పేజీ పజిల్స్ ఆధారంగా ఆడవచ్చు. దీని కోసం వినూత్న గేమిఫైడ్ నోటుబుక్‌ను ప్రారంభించింది. ఈ నోటుబుక్ చివరి పేజీ పజిల్స్‌ను ఆధునికంగా మార్చి, ఇంటరాక్టివ్ గేమ్స్‌గా తీర్చిదిద్దారు. ప్రతి రోజు విద్యార్థులు చివరి పేజీని స్కాన్ చేసి కొత్త గేమ్ ఆడవచ్చు. ఇది విద్యను ఆడుతూ నేర్చుకునే ప్రక్రియగా రూపొందించబడింది. ఇది విద్యార్థులను గేమ్స్, పజిల్స్ పై దృష్టి పెరిగేలా చేస్తుంది. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రగ్యానంద మాట్లాడుతూ క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ' కేవలం ఆట మాత్రమే కాదని, మన మైండ్‌ను ట్రెయిన్ చేసుకునే సరదా, సమర్థవంతమైన ఒక మార్గమన్నారు. ప్రతిరోజూ ఒక కొత్త పజిల్‌ను ఛాలెంజ్ చేయడం, విద్యార్థులు తమను తాము ఎలా పరీక్షించుకుంటారో చూడడం అనేది ఎంతో ఆసక్తిని రేకెత్తించే అంశమన్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి మాట్లాడుతూ చిన్నప్పుడు ఇంట్లో పజిల్స్ ఆడుతూ పెరిగామన్నారు. వాటివల్ల మా ఫోకస్, మానసిక స్థైర్యం బాగా పెరిగాయన్నారు. ఈ తరానికి అదే ఆనందాన్ని క్లాస్మేట్ ఇంత వినూత్నంగా అందిస్తుండటం అద్భుతంగా ఉందన్నారు. ఈ గ్రాండ్ మాస్టర్స్ తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లల చిన్నప్పుడు ప్రతిరోజూ పజిల్స్, బ్రెయిన్ గేమ్స్ ఆడమని ప్రోత్సహించేవాళ్లం అన్నారు. ఆ అలవాట్లే వాళ్ల మానసిక క్రమశిక్షణను నిర్మించాయనే విషయం ప్రత్యక్షంగా చూశామన్నారు. క్లాస్‌మేట్ 'ఎడ్యుగేమ్స్ ఇన్ఫినిటీ ఆ ప్రయాణాన్ని గుర్తుకు తెస్తుందన్నారు. ఇది పిల్లలు తమ మేధస్సును పదునుపర్చుకోవడానికి ఒక అద్భుతమైన మార్గం అన్నారు.

ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్‌కి చెందిన ఎడ్యుకేషన్ అండ్ స్టేషనరీ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వికాస్ గుప్తా మాట్లాడుతూ నేర్చుకోవడం ఒక ఆనందకరమైన ప్రక్రియ కావాలన్నారు. అది సృజనాత్మకత, ఆసక్తి, సరదా అనే విలువలను ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రయత్నం ఆ నమ్మకానికి రూపమివ్వడమేనన్నారు. ఈ విషయంలో ప్రగ్యానంద, వైశాలి ఆదర్శంగా నిలుస్తారన్నారు. వీరిద్దరి విజయాలు మనకు ఏం చెప్తున్నాయంటే.. ఏకాగ్రత, వేగం, సరైన సాధనాలు ఉంటే ఎవరికైనా విజేతలు కావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం దేశంలోని విద్యార్థుల ఆలోచనా తత్వాన్ని పదునుపరచాలని ఆశిస్తున్నామన్నారు. 30 నగరాల నుంచి పాల్గొనే విద్యార్థులు ఎడ్యుగేమ్స్ లీడర్ బోర్డులో పోటీ పడవచ్చన్నారు. ప్రతిరోజూ మెటా క్వెస్ట్ వీఆర్ హెడ్‌సెట్ వంటి ఆకర్షణీయ బహుమతులను గెలుచుకునే అవకాశం కలదన్నారు. ఫైనల్‌గా హాంగ్‌కాంగ్ డిస్నీల్యాండ్ సందర్శించవచ్చన్నారు.

# జగన్ రెడ్డికి బహిరంగ లేఖ

## ఏం సినిమా చూపిస్తావు జగన్ మామ

## లేఖలో నిలదీసిన మీర్జా ముజఫర్ బేగ్

## జగన్‌కు బహిరంగ లేఖ రాసిన తెదేపా నేత



**విజయవాడ మే 22 మేజర్ న్యూస్ :** లిక్కర్ మాఫియా రాజ్ కసిరెడ్డితో చీకటి లావా దేవిలను నిరూపించాలనే ఎంపీ కేసినేని చిన్ని సవాలుకు రోజులు గడుస్తున్నా ఇంతవరకు స్పందించని జగన్ రాబోయే 2.0 సినిమా చూపిస్తానంటూ నవ్వులు పండించడం సిగ్గుచేటని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మీర్జా ముజఫర్ బేగ్ ఎద్దేవా చేశారు మాజీ సీఎం స్థాయిని దిగజార్చుకోవద్దని హితవు పలికారు ఈ మేరకు జగన్ను ఊటంకిస్తూ ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందంటూ భయభ్రాంతులకు గురి చేసేలా హడావుడి చేయడం ఆనక బెంగళూరు యలహంక ప్యాలెస్ చేరుకోవడం జగన్కు పరిపాటిగా మారిందన్నారు గత ఐదేళ్లలో ప్రెస్ మీట్కు కు దూరంగా ఉన్న జగన్ ఏడాదిగా విలేకరుల సమావేశాలు పెట్టి మరీ రాబోయే 2.0లో సినిమా వేరే రకంగా ఉంటుందంటూ బ్లాక్ మెయిలింగ్, భయానక అశాంతి రాజకీయ వాతావరణనికి తెర తీయడం ఎంతవరకు సబబని బెగ్ ప్రశ్నించారు. విశాఖ ఋషికొండ వద్ద కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్యాలెస్ ఎటువంటి జవాబు దారితనముతో నిర్మించారని ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయని అన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి కుంభకోణాలు వెళ్ళునున్నాయని ఆరోపించారు. వందలు దాటి వేలకోట్ల కుంభకోణాలు లిక్కర్, మైనింగ్ ల ద్వారా ఇప్పుడు కూటమి ప్రభుత్వ విచారణలో వెలుగు చూస్తున్నాయన్నారు. 'దొంగే దొంగ 'దొంగ అన్నట్టుగా జగన్ వ్యవహార శైలి నిలుస్తోందన్నారు. ఐదేళ్ల కుంభకోణాల నల్లధనంఅంతా చివరకు తాడేపల్లి ప్యాలెస్ కే చేరిందన్నారు. ఇప్పటివరకు పాత్రధారులే పట్టుబడుతూ వచ్చారని, రాబోయే 2.0 లో స్కాముల సూత్రధారి సినిమాను ప్రభుత్వం ప్రజలకు చూపించడం ఖాయమన్నారు. నాడు దోపిడీకి, పరదాలకు, హంగు ఆర్భాటాలకు అప్పులు చేస్తే.... నేడు ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం అప్పులు చేస్తోందని స్పష్టీకరించారు. నాటి జగన్ పాపాలకు అప్పటి సీనియర్ అధికారులు నేడు బోనులో నిలబడటం అందర్నీ బాధిస్తోందన్నారు. అయినా చట్టం ముందర అందరూ సమానులే ననేలా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులేయడం శుభపరిణామం అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణ ప్రగతిని చూసి ఓర్వలేని జగన్ ఎన్ని అర్థరహిత విమర్శలు గుప్పించినప్పటికీ కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఇకనైనా జగన్ తన నాటకాలు కట్టబెట్టాలని ఆ లేఖలో బెగ్ సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ వేలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం



**విజయవాడ మే 22 మేజర్ న్యూస్ :** స్థానిక గాంధీ నగర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వ హించీన సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీందర్రాజు మీడితో మాట్లాడుతూ రేషనలైజేషన్ ద్వారా వీఆర్వో, వీయస్, వీఆర్ఏలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. డిపార్ట్మెంట్ హెడ్ ల ప్రమేయం లేకుండా సిబ్బంది ని తగ్గిస్తూ జీయస్ డబ్ల్యూయస్ వారు జీవో నెం.4 జారీ చేయడం దారుణం. అన్ని అసోసియేషన్ ల నుండి అభ్యర్ధన స్వీకరించాలి. భవిష్యత్ లో అన్ని అసో సియేషన్లతో కలిసి ఉమ్మడి కార్యాచరణ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులను, విలేజ్ సర్వేయర్ లను క్లస్టర్ విధానంలో రేషనైలేజేషన్ పేరుతో గ్రామ వార్డు సచివాలయాల డిపార్ట్మెంట్. వారు తేది. 17-05-2025న జీవో నెంబర్ 4 విడుదల చేస్తూ కొన్ని మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సచివాలయాలను జనాభా ప్రాతిపదికన క్లస్టర్ విధానం తీసుకొచ్చి రెండు, మూడు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేస్తూ, ఒక సచివాలయానికి ఒక విఆర్ఏ ను, లేదా సచివాలయానికి ఒక విలేజ్ సర్వేయర్ ను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ క్లస్టర్ విధానం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులను, 4722 విలేజ్ సర్వేయర్ లను తగ్గిస్తూ ఏ సచివాలయంలోను చూపించలేదు. దీని వలన పదోన్నతులకు అర్హులైన వీఆర్ఏ తీవ్ర అన్యాయం జరుగుతుంది. అదేవిదంగా అర్హులైన గ్రామ రెవెన్యూ అధికారులను రెవిన్యూ శాఖ లో ప్రమోషన్లు కల్పించాలి. రాష్ట్రం వ్యాప్తంగా రెవిన్యూ లో అనేక సమస్యలు ఉన్నా కూడా వీఆర్వోలను వీయస్‌లను తగిస్తూ సచివాలయం లో చూపించకుండా రెవిన్యూ సమస్యలపై సర్వేయర్ లపై రుద్దడం చాలా దారుణం.. అలాగే కారణం ఏమి టో కూడా చెప్పకుండా సిబ్బంది ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రం లోని గ్రామ రెవెన్యూ అధికా రులు, విలేజ్ సర్వేయర్ లు అందరూ ఆందోళనలో చెందుతున్నారు. ఈపాటికి మా అసోసియేషన్ ద్వారా రేషనైలేటేషన్ ప్రక్రియలో క్లస్టర్ విధానంలో జరుగుతున్న లోపాలను మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి అధికా రుల వరకూ రెవిన్యూ అధికారుల దృష్టికి రెవెన్యూకు సంబంధించి భూ విస్తీర్ణం పరిగణలోకి తీసుకోకుండా, జనాభా ప్రాతిపదికన రెండు సచివాలయాలను కలిపి క్లస్టర్లు చేయడం వల్ల గ్రామ స్థాయిలో రెవెన్యూ కి సంబంధించి భవిష్యత్తులో రైతులకు, ప్రజలకు, సేవలు అందించే విషయంలో ఇబ్బందులు అందరి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే గౌరవ రెవిన్యూ మంత్రివర్యులు, గ్రామ/వార్డు, సచివాలయాల మంత్రి గౌరవ చీఫ్ సెక్రటరీ వారి దృష్టికి, గ్రామ వార్డు సచివాలయాల ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. అందరూ కూడా గ్రామ రెవెన్యూ అధికారులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది ఉండదని చెప్పడం జరిగింది. కానీ మండల స్థాయిలో తహసిల్దార్లకు, రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధం లేకుండా గ్రామ వార్డు సచివాలయాల ఉన్నతాధికారుల ఆదేశా లతో మండల స్థాయిలో ఎంపీడీవోలు, అర్బన్ లో మున్సిపల్ కమిషనర్లు చేసిన ఈ క్లస్టర్ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని అధికారుల అందరికీ తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం ఈ క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాల యలను కలిపి ఒక విఆర్ ను రెవిన్యూ గ్రామం, భూ విస్తీర్ణం ప్రాతిపదికన కాకుండా చేసిన ఈ క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాలయాలను కలిపి ఒక విఆర్‌ను నియమించడం వల్ల ప్రతి విఆర్ ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్రపని ఒత్తిడి తో ఆనారోగ్యాలు పాలై గుండెపోటుతో మరణాలు సంభవించే అవకాశాలు ఎక్కువ అవురాయి, అందువలన వెంటనే జీవో నెంటర్ 4 పై ప్రభుత్వం పునరాలోచించాలని 2019 ముందు వరకు ఉన్న రెవిన్యూ క్లస్టర్ విధానంలో విఆర్వోల క్యాడర్ స్ట్రెంత్ 11,112 తగ్గకుండా ఒక రెవిన్యూ విలేజ్ కి ఒక విఆర్ ఉండే విధంగా అయినా చర్యలు తీసుకోవాలని కోరుచున్నామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, పోస్టులను అన్ని టెస్టులు పాసై అర్హులైన, గ్రేడ్-1, గ్రామ రెవెన్యూ అధికారులతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3,000 పోస్టు భర్తీ చేయడానికి చర్యలు తీసుకుని, గతంలో ప్రతి తహాసిల్దార్ కార్యాలయల లో రెండు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టులు ఉంటే, ఇప్పుడు కేవలం ఒక రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉండడం వల్ల, మండల స్థాయిలో వచ్చే అర్జీలు ఎంక్వైరీలు చేయడానికి ఆలస్యం అవుతున్నందున, పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున, రెవిన్యూ ఇన్స్పెక్టర్-2 పోస్టులు కూడా పునరుద్ధించినట్లయితే అర్హులైన గ్రేడ్-1, విఆర్వోల అందరికీ న్యాయం జరుగుతుంది. ఇప్పుడు పనిచేస్తున్న సుమారు 14,000 మంది గ్రామ రెవెన్యూ అధికారులలో సుమారు 3,000 మందికి సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించడం ద్వారా ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం ఉండదు, ఎందుకంటే ఇప్పటికే గ్రేడ్ 1, గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ సీనియర్ అసిస్టెంట్ స్కిల్ లో ఉన్నందున ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రస్తుతం పని చేస్తున్న గ్రేడ్ 2 వీఆర్వోలు అందరికీ గ్రేడ్-1, వీఆర్వోలుగా వన్ టైం సెటిల్మెంట్ గా ప్రమోషన్లు కల్పించి 2019 ముందు ఉన్న రెవిన్యూ క్లస్టర్ విధానం ద్వారా ప్రతి రెవిన్యూ విలేజ్ కి ఒక విఆరను కొనసాగించిన యెడల, అటు రైతులకు ప్రజలకు అందుబాటు లో ఉండి రెవిన్యూ సేవలు పూర్తిస్థాయిలో అందించడానికి అవకాశం ఉంటుం ది. ప్రభుత్వానికి మంచి పేరు లేవడానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పల నాయుడు, రాష్ట్ర కోశాధికారి ఏ. మౌళి బాష, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యకులు లక్ష్మి నారాయణ, డైరెక్ట్ రిక్రూట్ మెంట్ వీఆర్వో యస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసన్న కుమార్, విలేజ్ సర్వేయర్ రాష్ట్ర నాయకులు బి.మధు, జీయస్ డబ్ల్యూయస్ నాయకులు అజయ్ కుమార్,గ్రేడ్-2 వీఆర్వో నాయకులు రాజేష్, జోషి వీఆర్ఏ నాయకులు, రాష్ట్ర నాయకులు నర్పరాజు, అన్నిజిల్లాల అధ్యకులు కార్యదర్శిలు, అర్జున్ రావు, నాగేశ్వరావు, అప్పలనాయుడు, రాంబాబు రంగయ్య, అశోక్ రెడ్డి, రాజా శేఖర్ ఏలేశ్వరరావు, రాష్ట్రంలోని గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు





## 2వేల మందికి అన్నదానం.. రూ.70 వేలు అందజేసిన కొక్కిరి తిరుపతయ్య యాదవ్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** రాణిగారితోట,18వ డివిజన్, తారకరామ నగర్, పుష్కర ఘాట్‌లోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి గుడిలో భక్త ఆంజనేయ కమిటీ సభ్యుడు మచ్చ శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తూర్పు నియోజకవర్గం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కొక్కిర తిరుపతయ్య యాదవ్ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కొక్కిరి తిరుపతయ్య యాదవ్ రూ.70వేలు విరాళం అందజేయగా గద్దె క్రాంతి కూడా విరాళం అందజేశారు. సుమారు 2వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మారం రెడ్డి పురుషోత్తంరెడ్డి, దోమల రాజశేఖర్, కుమార్, గంద్ర రాజు, ఆరేపల్లి వెంకటేశ్వర రావు, మాదాల జయరాములు, గోగుల గోపి, గోళ్ళ శాంతి బాబు, జానీ, బలగాని నరసింహారావు, గంద్ర వెంకటేశ్వర్లు, పులిపాటి రాజు,కాళీ, బత్తుల బాలు, అంబడిపూడి దుర్గమ్మ, నాగం కుమారి, మహాలక్ష్మి, మరియమ్మ, మోటేపల్లి చిన్న, మునికృష్ణ, వేల్పుల సౌరి, మల్లెల కుమారి పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో గద్దె క్రాంతి కుమార్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని 15 డివిజన్ గాంధీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం ఉదయం టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారికి గద్దె క్రాంతి కుమార్ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు నిమిత్తం రూ 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అదే క్రాంతి కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డన చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 2 వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గాదిరెడ్డి అమ్ములు, చిన్నం ఈశ్వరరావు, ధార జయరామ కృష్ణ శాస్త్రి, వల్లభనేని నరసింహారావు, లంకె రాజు, చిన్నం వేంకటేశ్వర రావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో హనుమాన్ జయంతోత్సవం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలో హనుమాన్ జయంతోత్సవం గురువారం ఘనంగా జరిపారు. గుడ్లవల్లేరు మార్కెట్ సెంటర్, వార్పురోడ్, రైల్వేస్టేషన్ రోడ్ లలో గల ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తజనం పూజలు జరిపి, ప్రసాదం అందచేసారు. గుడ్లవల్లేరు పశువుల సంత(ఐటిఐ కాలేజ్) వద్ద పోల్ రాజ్ కాలువగట్టుపై గల శ్రీ వీరాంజనేయస్వామి మందిరం వద్ద "హనుమాన్ జయంతి"ని శ్రీవీరాంజనేయ యూత్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆరేపల్లి చిన్న వెంకటేశ్వరరావు, రమాదేవి దంపతులు విఘ్నేశ్వర పూజ, పంచామృతాల అభిషేకాలు, స్వామివారికి అష్టోత్తర, సింధూర సహిత నాగవల్లి సహస్రనామార్చన, నీరాజ మంత్ర పుష్పములు జరిపారు. అనంతరం శ్రీ వీరాంజనేయ యూత్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు శ్రీ వీరాంజనే యస్వామి గ్రామొత్సవం (ఊరేగింపు) కార్యక్రమం జరుపగా, భక్తులు పూజా కార్యక్రమాలలో, గ్రామొత్సవంలో కుటుం బ సమేతంగా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసా దాలు స్వీకరించారు.



# విమానాశ్రయంలో ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ సమావేశం

**ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ చైర్మన్ ఎంపీ బాలశౌరి, వైస్ చైర్మన్ ఎంపీ కేశినేని శివనాథ్ హాజరు**





**గన్నవరం మేజర్ న్యూస్ :** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి త్వరలో దేశ,విదేశాలకు కొత్త విమాన సర్వీసులు రాబోతున్నాయని ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ వైస్ చైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయం లో విమానాశ్రయ అభివృద్ధి గురించి ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ గురువారం సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ చైర్మన్ ఎంపీ బాలశౌరి, వైస్ చైర్మన్ ఎంపీ కేశినేని శివనాథ్, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పాల్గొన్నారు. రాజధాని ప్రాంతంలోని విజయవాడ విమానాశ్రయం అభివృద్ధి పలు అంశాలు ఈ సమావేశంలో విమానశ్రయ అధికారులతో చర్చించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియా తో మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ లో భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై చర్చించి ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. పలు ఎయిర్ లైన్స్ సంస్థలతో మాట్లాడి కొత్త విమాన సర్వీసులు ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే విధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కొత్త టెర్మినల్ పనులు ఆలస్యం అవటానికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణమన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచనలు మేరకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గన్నరం ఎయిర్పోర్ట్ డిజైన్ ఉండబోతుందన్నారు.



### ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో

## రాజకీయ పక్షాలు సహకరించాలి

**అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు దిశగా ప్రోత్సహించాలి**

**డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 22, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో రాజకీయ పక్షాలు అధికారులకు సహకరించాలని, అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈసీఐ ఆదేశాల మేరకు ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈఆర్వో, డీఈవో, సీఈవో తమతమ పరిధిలో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు వారి బూత్ లెవెల్ అసిస్టెంట్లకు సూచనలు చేసి వారి పరిధిలోని బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఎవరైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియపరచాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వారి విషయమై ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందజేశారు. రాష్ట్రానికి సంబంధించి శ్రీకాకుళం నుంచి బాపట్ల జిల్లా వరకు 1 నుంచి 100 నంబర్ల నియోజకవర్గాల వరకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కో బీఎల్‌వో లేదా బీఎల్‌వో సూపర్‌వైజర్‌కు జూన్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో మొదటి విడత శిక్షణ ఉంటుందని ఎన్నికల సంఘం తెలియజేసినట్లు వివరించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు. సమావేశంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సలీమ్, డీవీ కృష్ణ (సీపీఎం), కె.పరమేశ్వరరావు (ఆప్), తరుణ్ కాకాని (బీజేపీ), బి.అనిల్ (టీడీపీ), జె.శ్రీనివాస్ (జనసేన) పాల్గొన్నారు.

## గన్నవరం డిపోలో ఈ వేలంపాట



**గన్నవరం, మే 22, మేజర్ న్యూస్ :** ఎ.పి.యస్.ఆర్.టి.సి. గన్నవరం డిపోలో కమర్షి యల్ ఆదాయం పెంచుకొనుటకు గాను ఖాళీ స్థలములు లీజుకు ఇచ్చుటకుగాను, ఆభారగి స్థలములోనున్న టేకు, వేప గానుగ, దరిశనం, తంగేడు చెట్లను వేలం వేయబడును. 24 న మద్యాహ్నం 03-00 గంటలకు గన్నవరం డిపో ఆఫీస్ వద్ద ఈ వేలం పాట నిర్వహించబడును. ఆసక్తిగల వ్యాపారస్థులు ఈ వేలంపాట లో పాల్గొన వలసినదిగా గన్నవరం డిపోమేనేజరు కోరుచున్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999